కర్నూలు । నంద్యాల
వార్త
28 ఫిబ్రవరి 2023 మంగళవారం పేజీలు 4

# టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు ప్రజాస్వామ్యానికి తొలిమెట్టు

**- వైసీపీ ప్రభుత్వ వ్యతిరేకతే మా అభ్యర్థి గెలుపు : మాజీ ఎమ్మెల్యే భూమా**



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మార్చి నెలలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి గెలుపు ప్రజాస్వామ్యానికి తొలిమెట్టు అని ఇప్పటికే వైసీపీ ప్రభుత్వంపై ఉద్యోగ ఉపాధ్యాయ నిరుద్యోగులు, పట్టభద్రులు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని వారి సహకారంతో టిడిపి అభ్యర్థి గెలుపు సునాయసం అవుతుందని నంద్యాల మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల జిల్లా కేంద్రంలో తహాశీల్దార్, ఎంపిడిఓ, సబ్‌ట్రెజరీ, తెలుగుగంగ, కెసి కెనాల్, మైనర్ ఇరిగేషన్, ఎస్ఆర్‌బిసి, తాలూక, టూటౌన్ పోలీస్‌స్టేషన్లతో పాటు పలు కార్యాలయాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటర్లను టిడిపి అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు. పట్టణంలో టిడిపి పార్టీ విజయం కోసం అనేక మంది కార్యకర్తలు, నాయకులు విరివిగా కృషిచేస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో గత నాలుగు సంవత్సరాల కాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లను తీవ్ర మానసిక వేదనకు గురిచేశారన్నారు. ప్రతినెల 1వ తేది జీతాలు, పెన్షన్లు ఇవ్వలేని సౌభాగ్యస్థితిలో ఈప్రభుత్వం ఉందని వారికి రావాల్సిన పిఎఫ్ బకాయిలు, జిఐఎస్, పిఆర్సీ బకాయిలు, డిఏ, డిఆర్ అరియర్స్ ఇవ్వకుండా 2019 నుంచి రావాల్సిన డిఏలు కూడ ఇవ్వకుండా సతాయిస్తున్న ఈప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలంటే టిడిపి అభ్యర్థి గెలుపు కారణం కావాలన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మనీయార్ ఖలీల్, టిడిపి కౌన్సిలర్లు మాబు వలి, పిచ్చుక నాగార్జున, జైనాబి, శ్రీదేవి, మాజీ కౌన్సిలర్ ముడియం కొండారెడ్డి, వినయ్ భాస్కర్‌రెడ్డితో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతా మాఇష్టం..!

ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గ్రామ,వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసింది. సచివాలయాల్లో సచివాలయ ఉద్యోగులు అంతా మా ఇష్టం.. అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని బిలేహాల్,విరుపాపురం గ్రామాల సచివాలయాల్లో సచివాలయ ఉద్యోగులు సమయ పాలన పాటించడం లేదు. ప్రతిరోజు ఉద్యోగులు ఉదయం 10గంటలకు బయోమెట్రిక్ తంబ్ వేసి విధులకు హాజరు కావాల్సి ఉంది. అయితే బిలేహాలు,విరుపాపురం సచివాలయాల్లో కొంతమంది సచివాలయ ఉద్యోగులు తమ ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారు. ఉదయం 10గంటలకు విధులకు హాజరు కాకుండ 12గంటలకు విధులకు హాజరవుతున్నారని ఇలా అయితే మా సమస్యలు ఎవ్వరికి చెప్పుకోవాలని ఆ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**హాలహర్వి,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త** సమస్యల కోసం సచివాలయాలకు వస్తే సచివాలయాల్లో ఉద్యోగులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆరోపించారు. పలుమార్లు సచివాలయ ఉద్యోగుల పనితీరుపై పంచాయతీ కార్యదర్శులు,ఎంపిడిఓకు ఫిర్యాదుచేసినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆ గ్రామస్తులు వాపోతున్నారు. బిలేహాలు,విరుపాపురం గ్రామాల్లో కొంతమంది సచివాలయ ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శి,ఎంపిడిఓకు చెప్పకుండ ఫీల్డ్‌వర్క్ పేరు చెప్పి విధులకు దుమ్మా కొడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఫీల్డ్‌వర్క్ పేరుతో విధులకు దుమ్మా కొడితే తమ సమస్యలు ఎవరు పట్టించుకుంటారని స్థానికులు వాపోతున్నారు. అలాగే ప్రతిరోజు మద్యాహ్నం 3గంటలకు ప్రతి సచివాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించాల్సి ఉంది. ఈ స్పందన కార్యక్రమంలో అన్ని శాఖల సచివాలయ ఉద్యోగులు పాల్గొని ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన సచివాలయ ఉద్యోగులు స్పందనలో పాల్గొనకుండ ఇష్టానుసారంగా వెళ్లిపోతున్నారని ప్రజలు వాపోయారు. అంతేకాకుండ కొంతమంది సచివాలయ ఉద్యోగులు సాయంత్రం,బయోమెట్రిక్ తంబ్ వేయకుండ ఇంటికి వెళ్లిపోతున్నారని ఆ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. బిలేహాలు.విరుపాపురం సచివాలయాల్లో కొంతమంది సచివాలయ ఉద్యోగులు అంతా తమ ఇష్టం అని వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యం చేసే సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై

| Employee Name | Designation | In Time | Out Time |
|---|---|---|---|
| Y RAJENDRA KUMAR | Agriculture / Horticulture MPEO's | 09:46 AM | 05:00 PM |
| GOSI BASAVARAJU | Energy Assistant | NA | NA |
| Bangaru Lakshmikanth | Engineering Assistant | 09:52 AM | 05:02 PM |
| Chintakuntla Subhasree | Mahila Police & Women and child welfare Assistant | NA | NA |
| k anand | Panchayat Secretary (Grade V) | NA | NA |
| G SREEVANI | VRO | 10:55 AM | 05:32 PM |
| Madiga Ramu | Veterinary/Fisheries Assistant | 12:00 PM | NA |
| Talari Bharathi Rani | Village Surveyor | 09:47 AM | 05:07 PM |
| RAJESH KUMAR NAGETI | Welfare & Educational Assistant | 09:52 AM | 05:01 PM |

ఎంపిడిఓ ఆంటోనిని వివరణ కోరగా మండలంలోని అన్నిసచివాలయాల్లో సచివాలయ ఉద్యోగుల పనితీరుపై ప్రతిరోజు సమీక్షిస్తున్నామన్నారు. గతంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కొంతమంది సచివాలయ ఉద్యోగులకు మెమోలు జారీ చేసి జీతం కూడా నిలిపివేయడం జరిగిందన్నారు. బిలేహాలు,విరుపాపురం సచివాలయాల్లో విధుల పట్ల నిర్లక్ష్యం చేసే సచివాలయ ఉద్యోగులపై విచారణ చేసి వారికి మెమోలు జారీ చేసి జీతాలు నిలిపివేస్తామని ఆయన తెలిపారు. అలాగే విరుపాపురం, బిలేహాలు సచివాలయాల ఉద్యోగుల పనితీరుపై ప్రతిరోజు సమీక్షించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

# స్పందన కార్యక్రమంలో నిర్లక్ష్య దోరణి విడనాడాలి

**- సచివాలయాల్లో ప్రతిరోజు సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు గ్రీవెన్స్ నిర్వహించాలి : జిల్లా కలెక్టరు**

**నంద్యాల,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** స్పందన వినతుల పరిష్కారంలో అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్లక్ష్యదోరణి విడనాడి నిర్ణిత కాలవ్యవధిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జేసి టి నిశాంతితో కలిసి ధరఖాస్తులు స్వీకరించారు. కలెక్టరు మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో స్వీరించే ప్రతి ధరఖాస్తును ఓపెన్‌చేసి పరిష్కరించడమా లేదా తిరస్కరించడమా అనే అంశాలపై వివరణ ఇవ్వాలని తిరస్కరించదలిస్తే సరైన కారణాలు విశ్లేషించి ఇవ్వాలన్నారు. స్పందన గ్రీవెన్స్ అడిట్ చేయాల్సి ఉంటుందని ఇందు కోసం రెవిన్యూ, పంచాయితీ రాజ్, మున్సిపాలిటి, హౌసింగ్, అగ్రికల్చర్, హెల్త్ తదితర శాఖల సిబ్బందితో అడిట్ బృందాలు ఏర్పాటు చేసుకోవాలని అదేశించారు. కొన్ని మండలాల్లో సచివాలయ అధికారులు సరైన రీతిలో స్పందించకపోవడం వల్ల అధికంగా ధరఖాస్తులు వసు_న్నాయని ప్రతిరోజు సచివాలయాలోల సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఏ ఒక్క ధరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లరాదన్నారు. కోర్టు కేసుల విషయంలో ఉన్నతాధికారుల అదేశాలు పాటించాలన్నారు. వార్త పత్రికల్లో ప్రచురితమయ్య వ్యతిరేక వార్తలపై వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించి యాక్షన్‌టెకెన్ రిపోర్టు సేకరించుకోవాలన్నారు. సమస్యల పరిష్కార వేదికలో కొన్ని శిరివెళ్ల మండలం గుంప్రమానుదిన్నె నివాసి మధు సుధర్శన్ అనే వ్యక్తి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా పనిచేస్తున్న నారాయణమ్మ దొంగ సర్టిఫికెట్ సృష్టించి ఆ సర్టిఫికెట్‌తో ఉద్యోగం పొందారని దానిపై విచారణ చేయాలని కోరారు. గోస్పాడు మండలం నివాసి ప్రసన్న రాణి మథర్‌థెరిస్సా గ్రామైక్యసంఘంలో విఏఓ (బుక్‌కీపర్)గా మూడు సంవత్సరాలు పనిచేస్తున్నానని గ్రామంలో ఉన్న 30 గ్రూపులకు ప్రభుత్వ పథకాలన్నింటిని వివరించి వారికి స్త్రీనిధి ద్వారా రుణాలు ఇప్పించి పొదుపు పట్ల అవగాహన కల్పించానని ఇంతవరకు నాకు ఎలాంటి గౌరవ వేతనం రావడం లేదని ఇప్పించాలని కోరారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 228 మంది ధరఖాస్తుదారులు తమ సమస్యలపై కలెక్టరు, జేసిలకు విన్నవించారు. కార్యక్రమంలో డిఆర్వో పుల్లయ్య, అన్నిశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఏడు గడ్డివాములు దగ్ధం

**-రూ.3లక్షలు ఆస్తినష్టం**



**హాలహర్వి,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో సోమవారం ఏడు గడ్డివాముల దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. భాదితులు తెలిపిన వివరాల మేరకు గూళ్యం గ్రామంలో ఊరిబయట కన్నడ పాఠశాల ఆవరణం దగ్గర దేవిరెడ్డి, శివకుమార్,రొక్కప్ప,వీరేష్‌గౌడ్,బాలన్నగౌడ్,రవీంద్రగౌడ్,సిద్ధమూర్తి రైతులకు సంబంధించిన గడ్డివాములు సోమవారం సాయంత్రం 6గంటల సమయంలో ఆకస్మికంగా గడ్డివాములపై మంటలు చెలరేగాయి. ఇది గమనించిన స్థానిక రైతులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. వెంటనే గ్రామ మహిళా పోలీస్ శాంతికి సమాచారం అందించారు. మహిళా పోలీస్ శాంతి ఆలూరు ఫైర్ ఇంజన్ సిబ్బందికి సమాచారం అందచేశారు. ఆలూరు నుండి ఫైర్‌ఇంజన్ వచ్చి మంటలను అదుపు చేసేలోగ గడ్డివాములు కాలి బూడిదయ్యాయి. రైతులు గడ్డివాములు కాలిపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. పశువుల కోసం కర్ణాటక నుండి పశుగ్రాసం తెచ్చుకున్నామని ఆకస్మికంగా మంటలు చెలరేగి గడ్డివాములు కాలి బూడిద కావడంతో దాదాపు రూ.3లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. గడ్డివాములు కాలి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని గ్రామస్తులను అధికారులను కోరారు. గడ్డివాములు కాలిపోయిన విషయం తెలుసుకున్న హాలహర్వి పోలీసులు ఏఎస్ఐ ఇంద్రుడు,సిబ్బంది గోవర్ధన్,విజయ్‌కుమార్‌లు సంఘటన స్థలానికి చేరుకుని భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఉపాధ్యాయుడు సస్పెన్షన్..!

**–హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసు**

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ఓ ఉపాధ్యాయుడు ఓ కేసులో జైలుకు వెళ్లినప్పటికి అతని విషయాన్ని ఉన్నతాధికారులకు తెలపకుండా జైల్లో ఉన్న కాలానికి ఈఓఎల్ లీవ్ అన్ లాస్ అప్ పే అప్లయి చేసినందులకు ఆ ఉపాధ్యాయున్ని సస్పెన్షన్ చేస్తు, ప్రధానోపాధ్యాయునికి చార్జిమెమో ఇచ్చిన సంఘటన ఉమ్మడి కర్నూలు జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల మేరకు ఉమ్మడి కర్నూలు జిల్లా డిఇఓ వి రంగారెడ్డి కర్నూలు దగ్గరలోని వసంతనగర్ జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాలలో పనిసర్దుబాటుపై కర్నూలులోని డబ్ల్యుసి కాలనీలో పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంటు ఎం మనోహార్‌ను సస్పెండ్ చేస్తు విషయం తెలపకుండా వున్న హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసు ఆర్‌సినం.9048/ఎ2 2022 మేరకు రంగారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఉత్తర్వుల మేరకు మనోహార్ 27/10/2022 సిసి నం.274/2019 యు/ సెక్షన్ 138 ఎన్ ఐ యాక్టు మేరకు క్రిమినల్ కేసుల్లో సుమారు 40 రోజులు 27/10/2022 నుంచి 07/12/2022 వరకు ఉన్నాడని ఆరోజులకు ఈఓఎల్ లీవ్ అన్ లాస్ అప్లయి చేసి రిమాండ్ విషయాన్ని గోప్యంగా ఉంచారని ఆ ఉత్తర్వుల్లో పాల్గొన్నారు. ఆ పాఠాశాల ప్రధానోపాధ్యాయుడు కూడ సంబంధిత విషయాన్ని గోప్యంగా ఉంచినందుకు అతనికి కూడ షోకాజ్ నోటీసు ఇచ్చి కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈఉత్తర్వుల్లో మనోహార్ రిమాండ్‌లోకి వెళ్లిన 27/10/2022 నుంచి సస్పెన్షన్ అమలుచేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# సైకో పోవాలి.. సైకిల్ రావాలి..!

**ప్యాపిలి పిబ్రవరి27(ప్రభాతవార్త):** రాష్ట్రంలో సైకో పాలన పోవాలి..సైకిల్ అధికారంలోకి రావాలని టిడిపి బిసి సాధికారిక కమిటి రాష్ట్ర కన్వీనర్ నాగేశ్వరరావుయాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి, టిడిపి పరిశీలకులు కాటమయ్యలు అన్నారు. మండల పరిధిలోని బావిపల్లె, బోంచెర్వుపల్లె గ్రామాలలో సోమవారం పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకో పోవాలంటే ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. వైకాపా ప్రభుత్వంలో ఎక్కడ చూసిన కబ్జాలు, పన్నులు భారాలు, ఉద్యోగులకు జీతాలు రాని దుస్థితి, టిచర్ పోస్టుల రద్దు, కుట్రలు, కుతంత్రాలు కనిపిస్తున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. జాతీయ విద్యావిధానం పేరుతో 117జీవోను అమలు చేసి విద్యావ్యవస్థను నాశనం చేస్తునా ్నరని, సంక్షేమ పథకాలను రద్దు చేశారని ద్వజమెత్తారు. ప్రజలు వైకాపాకు ఎందుకు ఓటు వేయాలో ఆలోచించాలని కోరారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న వైకాపా పాలకులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు టిడిపిని గెలిపించి తగిన బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో సైకోను ప్రజలు ఇంటికి పంపడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణ, మాజీ ఎమ్పీపి ఆర్ఈ.రాఘవేంద్ర, టిడిపి నాయకులు లింగన్న, ఎమ్పీటిసి శ్రీరాములు, కృష్ణయ్య, కాంతారావు, బిసి సెల అధికార ప్రతినిధి రామ్మోహన్‌యాదవ్, నాగేంద్ర, రామసుబ్బయ్య, జలదుర్గం విష్ణు, ఐటిడిపి కార్యదర్శి వినయ్‌చౌదరి, జిల్లా కార్యదర్శి గోవిందు, తెలుగు యువత అధికార ప్రతినిధి అభిలాష్‌రెడ్డి, బబ్లుయాదవ్, జగన్, వాణిజ్య విభాగం వెంకటేష్ చౌదరి, మల్లికార్జున, రామాంజనేయులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన చల్లా విక్రాంత్‌రెడ్డి

**అవుకు,ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా పర్యటనలో ఉన్న రాష్ట్ర పంచాయతీరాజ్,భూగర్భ,గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని అవుకు మండల వైఎస్సార్‌సీపీ యువనాయకులు చల్లా విక్రాంత్‌రెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా చల్లా విక్రాంత్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలవడం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర మంత్రితో బనగానపల్లె నియోజకవర్గం మరియు అవుకు పట్టణం అభివృద్ధి విషయాలను మరియు సమస్యలను ఆయనకు వివరించినట్లు తెలియజేశారు.మంత్రి పెద్దిరెడ్డి అవుకు మండల అభివృద్ధికి సహకరిస్తానని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చల్లా విక్రాంత్‌రెడ్డితోపాటు పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.



## మైనర్ డ్రైవింగ్ లపై స్పెషల్ డ్రైవ్ ..

**కర్నూలు క్రైమ్,ఫిబ్రవరి,27,ప్రభాతవార్త** :-కర్నూలు పట్టణ పరిధిలోని రోడ్డు ప్రమాదాలను నివారిండానికి కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ నాగభూషణం ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసులు కర్నూలు నగరంలోని ముఖ్యమైన ప్రదేశాల్లో మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి మోటారు వాహనాల చట్టం ఉల్లంఘినల పై సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ స్పెషల్ డ్రైవ్ భాగంగా కర్నూలు నగరంలోని ఓల్డ్ ఈద్గా సెంటర్లో మోటారు వాహనాల





పై ట్రిపుల్ రైడింగ్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న 32 మంది మైనర్ల పై ట్రాఫిక్ నింబంధనల ఉల్లంఘనల కేసులు నమోదు చేసి రూ.42190 జరిమానా విధించడం జరిగింది.మైనర్ డ్రైవింగ్ చేసిన వాహనదారులకు కర్నూలు నగరంలోని కొత్తపేట దగ్గర ఉన్న కర్నూలు ట్రాఫిక్ పోలీస్ సేషన్ దగ్గర ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని త్రిబుల్ డ్రైవింగ్ చేయకూడదు సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదు రాంగ్ రూట్ వెళ్లకూడదని హెల్మెట్ ధరించవలెనని రోడ్డు ప్రమాదముల వలన నష్టముల గురించి కర్నూలు ట్రాఫిక్ డిఎస్పీ వివరించారు.ప్రత్యేకంగా మైనర్ డ్రైవింగ్ చేసిన వాహన చోదకుల తల్లిదండ్రులను పిలిపించి వారికి పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని సూచించడం జరిగింది.అంతే కాకుండా మైనర్లచే ఇంకెప్పుడు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించమని ప్రతిజ్ఞ చేయించినట్లు ట్రాఫిక్ డిఎస్పీ తెలిపారు.

# చట్టపరిధిలో.. సత్వర పరిష్కారం..!

**- స్పందనకు 72 ఫిర్యాదులు స్వీరణ : జిల్లా ఎస్పీ**



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో సత్వర పరిష్కారం జరుగుతుందని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. 72 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. స్పందనకు వచ్చే ఫిర్యాదుల సమస్యలను క్షుణ్ణంగా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఒకొక్క సమస్యపై సబంధిత అధికారులతో ఎస్పీ ఫోన్‌లో మాట్లాడారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం జరిగించాలని అన్నారు. స్పందనకు వచ్చే ఫిర్యాదులు మరలా పునరావృతం కాకుండా చూడాలని అదేశించారు. ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. స్పందనలో అధికంగా సివిల్ తగాదాలు, అన్నదమ్ముల మధ్య అస్తితగాదాలు, కుటుంబ కలహాలు, అత్తాంటి వేధింపులు మొదలైన ఫిర్యాదులున్నాయన్నారు. ఫిర్యాదులపై అధికారులు తీసుకున్న చర్యలను జిల్లా కార్యాలయానికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని తెలిపారు. ప్రతిసోమవారం పోలీస్‌స్టేషన్‌లో, సర్కిల్ అఫీసు, డిఎస్పీ అఫీసులో స్పందన కార్యక్రమం ఉంటుందన్నారు. స్పందనకు వచ్చిన సమాచారాన్ని జిల్లా ఎస్పీ కార్యాలయానికి తెలపాలన్నారు. ఈకార్యక్రమంలో దిశ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ కల్పన సిబ్బంది పాల్గొన్నారు.

## యాగంటి ఉమామహేశ్వర్లకు పల్లకిసేవ

**బనగానపల్లె, ఫిబ్రవరి27,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామివార్లకు సోమవారంను పురస్కరించుకుని ఆలయ పరిసరాల్లో వైభవంగా పల్లకిసేవ నిర్వహించారు.ప్రదోషకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ ఉమామహేశ్వర్ల ఉత్సవమూర్తులను పల్లకిలో ఉంచి పల్లకిసేవ నిర్వహించారు.అదే విధంగా పల్లకిసేవలో పాల్గొన్న భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,ఆలయ అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ,కిషోర్ కుమార్ శర్మ,లోక్‌నాథ్ శర్మ,రాఘవేంద్ర శర్మ,ప్రవీణ్ శర్మ,ఆలయ సిబ్బంది రమేష్,ప్రసాద్,ఆర్కియాలజి అధికారి అశ్వన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు ఉచిత సేవలు అందించడమే లయన్స్ క్లబ్ ధ్యేయం

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** పేద ప్రజలకు ఉచితంగా సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత విస్తృత సేవలు అందించడమే ప్రధాన ధ్యేయంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ జిల్లా గవర్నర్ రామచంద్ర ప్రకాష్ పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల జిల్లా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చంద్రమోహన్, కార్యదర్శి కూరా ప్రసాద్, కోశాధికారి రత్నకుమార్ నిర్వహణలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు, లయన్స్‌జిల్లా చైర్మెన్ డా.రవికృష్ణ, కొట్టె చంద్రశేఖర్ పర్యవేక్షణలో పట్టణంలో రూ.4లక్షల వ్యయంతో వివిధ సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. లయన్స్‌సేవలు మరింత విస్తృతం చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో కూడ సేవా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ముఖ్యంగా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు ప్రతిగ్రామంలో చేపట్టాలన్నారు. రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జి.రామకృష్ణారెడ్డి, గురురాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత డా.దస్తగిరిరెడ్డిలు మాట్లాడారు. గత 50 సంవత్సరాలుగా లయన్స్‌క్లబ్ ప్రజల కోసం చక్కటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని భవిష్యత్తులోకూడ ఇదే విధమైన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. లయన్స్ కార్యదర్శి కూరా ప్రసాద్ తండ్రి శ్రీనివాస్ స్వర్గధామం అభివృద్ధి కోసం రూ.30 వేల విరాళాన్ని లయన్స్‌క్లబ్ గవర్నర్‌కు అందజేశారు. బాలాజీ కళ్యాణమండపంలో వికలాంగుల సంక్షేమ సంఘం కో ఆర్డినేటర్ రమణయ్య నిర్వహణలో సభ్యుల విరాళాలతో 19మందికి కుట్టుమిషన్లు, 13మందికి వినికిడి మిషన్లు, 9మందికి చక్రాల కుర్చీలను దివ్యాంగులకు అందజేశారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం ఇచ్చారు. ఐదు దశాబ్దాలకు పైగా ప్రజలకు విస్తృత సేవలు అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఈసేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తామన్నారు. కార్యక్రమంలో పసుపుల వెంకటరమణ, సత్యనారాయణ, కశెట్టి చంద్రశేఖర్, నాగమహేష్, బద్రిశెట్టి శ్రీకాంత్, రమణయ్య, రవిప్రకాష్,గోళ్ల సుదర్శనం, లాలిస్వామి, రామన్న, వెంకటేశ్వర్లు, ఇమ్మడి రామకృష్ణుడు, డా.వినోద్, పవన్, సురేష్, మామిళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని గెలిపించుకుందాం

**కౌతాళం, ఫిబ్రవరి27, ప్రభాతవార్త ;** గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని గెలిపించుకుందామని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండలకేంద్రమైన కౌతాళంలోని క్లస్టర్ ఇన్‌చార్జి వెంకటపతిరాజు, యూనిట్ ఇన్‌చార్జి విశ్వనాథ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభ్యర్థిని గెలిపిస్తే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని చెప్పారు. ప్రజా, నిరుద్యోగ సమస్యలపై ఎప్పటికప్పుడు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజానంద్, సిద్ధు, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయాలి

**- కలెక్టరేట్ ఎదురుగా సమతా సైనికదళ్ నిరాహారదీక్షలు**

**నంద్యాల హాస్పటల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాల్లో బొమ్మలసత్రంలో ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పట్టణ కూడలిలోకి తరలించాలని డిమాండ్ చేస్తు సమతా సైనిక్‌దళ్ అద్వర్యంలో సోమవారం నుంచి రిలేనిరాహారదీక్షలు చేపట్టినట్లు జిల్లా అధ్యక్షకార్యదర్శులు అల్వకొండ ప్రేమ్‌కుమార్, పసుపుల మల్లిఖార్జున, నల్లమల అబ్రహాంలు తెలిపారు. బొమ్మలసత్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 14న విధ్వంసానికి గురయిందని ఇంతవరకు బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమన్నారు. పాలకులు అంబేద్కర్ విగ్రహాన్ని నంద్యాల ప్రధాన కూడలిలో ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారని ఆ హామి ఇంతవరకు నేరవేరలేదన్నారు. జిల్లా ఏర్పడిన తరువాత జిల్లా కేంద్రంలో ప్రభుత్వం స్థలం కేటాయించి అంబేద్కర్ పేరున అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. 15 రోజుల్లో మా డిమాండ్లను పరిష్కరించాలని అధికారులకు విన్నవించారు. కార్యక్రమానికి ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు, బిటిఎఫ్‌జిల్లా అధ్యక్షులు సతీష్‌కుమార్, మాలమహానాడు అధ్యక్షులు రాముడు, మార్కు, మహిళా నాయకులు పట్నం రాజేశ్వరీ, పసుపుల మల్లిఖార్జున, సగినాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్ల గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**కల్లూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, పాణ్యం ఇన్‌చార్జీ గౌరు చరితా అదేశాల మేరకు పాణ్యం నియోజకర్గం ఒకటవ క్లస్టర్ ఇంచార్జీ అయిన మాదేసు,యూనిట్ ఇన్‌చార్జీలు పర్ల గ్రామ మహానంది, సోమేష్ అధ్యక్షతన పర్ల గ్రామంలోని ఓటర్లు అయిన పట్టభద్రులను, ఎంపీపీ స్కూల్ బిసి కాలనీ, ఎంపీపీ స్కూల్ ఎస్సీ కాలనీ, జడ్పీ హైస్కూల్ టీచర్లను కలిసి పశ్చిమ రాయలసీమ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పర్ల గ్రామ ఎంపిటీసి-2 మేకల శేషన్న, యు రామగిడ్డయ్య, ఐ టిడిపి తోళ్ళ వెంకటేష్, ఐ టిడిపి అయ్యరాజు, కెవై శేఖర్, రామ్, రవి తదితర టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నిత్యన్నదానం ఏర్పాటు శుభపరిణామం

**- వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి -వెల్దుర్తి ఎస్సై ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు...**

**వెల్దుర్తి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని జర్నలిస్టు కాలనీలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వర సద్గురుసాయినాథ అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయకమిటీ ఆధ్వర్యంలో నిత్యన్నదానం ఏర్పాటుచేయడం శుభపరిణామమని వెల్దుర్తి ఎస్సైపి.చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు.ఆలయకమిటీ చేస్తున్న ఈ సేవా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఎస్సై ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం ఏర్పాటుచేశారు.ఆలయానికి వచ్చిన ఎస్సైకు ఆలయ కమిటీ అధ్యక్షులు బొమ్మన నాగసుదర్శన్‌రెడ్డి స్వాగతం పలికారు.ఎస్సై,తన కుటుంబసభ్యులతో కలిసి ఆలయంలోని స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎస్సై తమ పిల్లలతో కలిసి నిరుపేదలకు స్వయంగా వడ్డించారు.నిరుపేదల ఆకలిని తీర్చే ఈ కార్యక్రమం అందరికి ఆదర్శమం కావాలన్నారు.ఈ కార్యక్రమానికి తన సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు.ఆలయకమిటీ వారు ఎస్సైకు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మధు,మహేష్‌ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా ఎంఎల్‌సి అభ్యర్థిని గెలిపించండి

**వెల్దుర్తి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల తెదేపా ఎంఎల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాలని జిల్లాతెదేపా నాయకులు బొమ్మనశివశంకర్‌రెడ్డి,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అన్నారు.స్థానిక తెదేపా కార్యలయంలో సోమవారం ఎంఎల్‌సి అభ్యర్థి పోస్టర్లను వారు కర్నూలు పార్లమెంట్ ఎంఎల్‌సి ఇంచార్జ్ వీర,తెదేపా నాయకులు,కార్యకర్తలతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్ మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు.రాష్ట్రంలో రామరాజ్యం రావాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వీరభద్రుడు,హరి,మెకానిక్ నారాయణ,శశి,రఘుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై వెల్దుర్తి ఏపిజిబిలో కళాజాత

**వెల్దుర్తి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :** ఆర్థిక అక్షరాస్యతపై వెల్దుర్తి ఏపిజిబిలో సోమవారం మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమం నిర్వహించారు.కర్నూలు కళాజాత బృందం మాటలు,పాటల ద్వార ఖాతాదారులకు అవగాహన కల్పించారు.బ్యాంకు ద్వారా అందించే రుణాలు,భీమాల గురించి వివరించారు.ప్రధానమంత్రి సురక్ష భీమాయోజన,ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమాయోజన,అటల్ పెన్షన్ స్కీంల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది,బిసిలు,గ్రామపెద్దలు,ఖాతాదారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అపోలో ఫార్మసీలో దొంగతనం చేసిన మహిళలు

**- సిసి పుటేజితో కనుగొన్న ఫార్మసీ సిబ్బంది..**

**వెల్దుర్తి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని అపోలో ఫార్మసీలో సోమవారం ఇద్దరు మహిళలు దొంగతనం చేశారు.50 సంవత్సరాల వయస్సు ఉన్న ఇద్దరు మహిళలు మందులు కొనేందుకు ఒక సంచితో అక్కడకు చేరుకొని ఒకరు మందులు కొనుగోలు చేసి బిల్లు చెల్లించేందుకు కౌంటర్ వద్దకు చేరుకొని మాట్లాడుతుంది.ఇంకొక ఆమె ఆమెతో తెచ్చుకున్న సంచిలో కొన్ని వస్తువులను వేసుకుంది.అయితే వారు అక్కడి నుంచి ఉడాయించారు.సర్దిపెట్టుకున్న ర్యాక్‌లో వస్తువలు కనిపించకపోవడంతో సిబ్బంది సిసి పుటేజిని పరిశీలించారు.దీంతో వారు చేసిన దొంగతనం బయటపడింది.సిసి పుటేజి వీడియో సోషల్‌మీడియాలో రావడంతో వైరల్ అయ్యింది.

## నాటుసారా స్థావరంపై దాడులు

**- ఇద్దరు అరెస్ట్**

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని గద్దరాళ్ల కొండపై సెబ్ సీఐ హరిక్రిష్ణ ఆధ్వర్యంలో నాటుసారా తయారీపై సెబ్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. ఇందులో పట్టణానికి చెందిన శివారెడ్డి మరియు శ్రీనివాస్ అనే ఇద్దరు వ్యక్తులను గుర్తించి వారి వద్ద 600 లీటర్లు నాటుసారా తయారీకి అవసరమైన బెల్లం ఊట, 5 లీటర్లు నాటుసారాను



గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని కలిగి ఉన్నా తరలించినా, నాటుసారా తయారు చేసినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐ శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులను సన్మానించిన భానుముక్కల రైతు సంఘం

**బనగానపల్లె, ఫిబ్రవరి27,ప్రభాతవార్త:** పట్టణంలోని భానుముక్కలలో ఈనెల 21,22వ తేదీల్లో నిర్వహించిన పెద్దమ్మ దేవర విజయవంతం కావడంతో భానుముక్కల రైతు సంఘం సభ్యులు మండల అధికారులను,పోలీసులను సన్మానించారు.పదకొండు సంవత్సరాల తరువాత భానుముక్కలలో పెద్దమ్మ దేవర పెద్దఎత్తున కొండపేట మరియు పరిసర కాలనీల వారు నిర్వహించుకున్నారు.ఇందులో భాగంగా భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పెద్దమ్మ దర్శనం కల్పించడంతోపాటు మొక్కులు చెల్లించుకునేలా సదుపాయాలు కల్పించారు.పెద్దమ్మకు భక్తులు పొట్టేళ్లు,మేకపోతులను బలిచ్చి మొక్కులు చెల్లించుకునే ప్రదేశంలో అపరిశుభ్రత లేకుండా పారిశుద్ధ్య కార్మికులతో ఎంపిడివో శివరామయ్య ఆధ్వర్యంలో ఈవో ఖలీల్ ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టారు.అలాగే విద్యుత్ అధికారులు ఏడీ వెంకట్రామిరెడ్డి,ఏఈలు శ్రీనివాసులు,గర్జప్ప,సిబ్బంది ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించారు.దీంతోపాటు వాహనాల రాకపోకలతోపాటు ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసులు తగు చర్యలు చేపట్టారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐలు పి.రామిరెడ్డి,రామాంజనేయరెడ్డి,జగదీశ్వరరెడ్డి,నరేష్‌లు తమ సిబ్బందితో కలిసి బందోబస్తు చర్యలు చేపట్టి పెద్దమ్మ దేవర విజయవంతం కావడంతో తమ వంతు కృషి చేశారు.దీంతో భానుముక్కల రైతు సంఘం సభ్యులు ఆయా అధికారుల కార్యాలయాల వద్దకు వెళ్లి శాలువకప్పి,పూలమాలతో సన్మానించి భానుముక్కల గ్రామ ప్రజల తరుపున రైతు సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పాల పై బోనస్ పంపిణీ

**బనగానపల్లె,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:** కర్నూలు మిల్క్ యూనిట్ విజయడైరీ వారి తరుపున బనగానపల్లె యూనిట్ మేనేజర్ మధుసూదన్ బాబు ఒక లీటర్ పాలు పై రూ.2ల చొప్పున బోనస్ పంపిణీ చేశారు.మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో జై దుర్గా సెంటర్ నందు 30 మంది సభ్యులకు రూ.34290లు దుర్గా సెంటర్ 8 మంది సభ్యులకు రూ.10549లను,శాంతి మహిళా సెంటర్ నందు 4 మందికి రూ.20868లు,ఏజెంట్స్ నర్మదమ్మ,సుమతిదేవి,కుమారిలు పంపిణీ చేసినట్లు తెలిపారు.గ్రామంలోని సెంటర్లకు మొత్తం బోనస్ రూ.65707లను పంపిణీ చేసినట్లు మేనేజర్ మధుసూదన్‌బాబు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజ్ఞానశాస్త్ర ప్రదర్శన

**బనగానపల్లెరూరల్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ స్వర్ణలతాదేవి ఆధ్వర్యంలో సోమవారం విజ్ఞానశాస్త్ర ప్రదర్శనను ఫిజిక్స్ విభాగ సహకారంతో నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలతాదేవి మాట్లాడుతూ ఉన్నతమైన ఆశయాలతో సైన్స్‌లో గొప్ప గొప్ప ఫలితాలను తీసుకురావాలని ఆమె తెలిపారు.ఫిజిక్స్ విభాగాధిపతి ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ సైన్స్ అనేది అనంతమైనదని ఎన్నో ఉన్నతమైన ప్రమాణాలతో ఎంతో మంది సైంటిస్ట్‌లు పరిశోధనలు చేస్తున్నారని ఆయన తెలిపారు.విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా మారాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం విద్యార్థులు వేసిన పెయింటింగ్‌లను అధ్యాపకులు,విద్యార్థి బృందం తిలకించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సూర్యనారాయణరెడ్డి,సుధాకర్‌రెడ్డి, రామకృష్ణ, కౌసల్యాదేవి,నరేంద్రనాథ్‌రెడ్డి,నాగరాజారెడ్డి,నాగతిమ్మయ్య,రవికుమార్,వరలక్ష్మి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతను సాధించాలి

**గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతను సాధించాలని గూడూరు మండల విద్యాశాఖ అధికారి సునీలమ్మ అన్నారు. సోమవారం మండలంలోని మునగాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థుల నోట్ బుక్కులను పరిశీలించారు. అదే విధంగా విద్యార్థులకు పదవ తరగతిలో అధ్యాపకులు అందిస్తున్న భోదనలను గురించి విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. అలాగే నాడు నేడు కింద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈమె వెంకట పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘుపతి, అధ్యాపక బృందం ఉన్నారు.

## ఈకేవైసీకీ నేడు చివరి తేది

**అవుకు,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:** రైతులు తమ పంటల నమోదుకు ఈకేవైసీకి 28వ తేది చివరి తేది అని అవుకు మండల ఏవో బి.ప్రసాదరావు తెలిపారు.మండలంలోని అవుకు మరియు శింగనపల్లె రైతు భరోసా కేంద్రాలను సోమవారం వ్యవసాయాధికారి ప్రసాదరావు సందర్శించారు.అనంతరం పంట నమోదు మరియు ఈకేవైసీ ప్రక్రియలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏవో ప్రసాదరావు మాట్లాడుతూ రబీ కాలంలో అవుకు మండలంలో 14200 ఎకరాలలో వివిధ పంటలను సాగు చేయడం జరిగిందని వీటికి సంబంధించిన పంట నమోదు కార్యక్రమం 98శాతం పూర్తయిందని అలాగే పంట నమోదు చేసుకున్న రైతులు వారి యొక్క ఈకేవైసీ 94శాతం పూర్తయిందని ఆయన తెలియజేశారు.ఇంకా ఈకేవైసీ చేయించుకోని రైతులు ఆయా గ్రామాలలోని రైతుభరోసా కేంద్రాలలో సంప్రదించి ఈనెల 28వ తేదిలోగా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సింధియా,బాషా,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శిక్షణకు హాజరు కానీ పిఓ, ఏపిఓలకు షోకాజ్ నోటీసులు

**- ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందిగా నిర్వహించాలి**

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారులకు అప్పగించిన పనులను బాధ్యతాయుతంగా నిర్వహించి పోలింగ్ సరళీని సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. సోమవారం జేసి టి.నిశాంతితో కలిసి నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ శిక్షణ తరగతులకు గైర్హాజరైన పోలింగ్ అధికారులు ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంటు ప్రిసైడింగ్ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని డిఆర్వో పుల్లయ్యను అదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, టాయిలెట్స్, పర్నిచర్, ర్యాంపులు తదితర సౌకర్యాలు పరిశీలించాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదికలు సిద్ధం చేయాలని పట్టణ డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డిని అదేశించారు. షార్ట్ టెండర్లను పిలిచి పోలింగ్ సామాగ్రిని సమకూర్చుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియకు అవసరమయ్యే వాహనాలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. స్వీప్‌కార్యక్రమం ద్వారా ఓటర్లలో విస్తృత ప్రచారం కల్పించాలని నోడల్ అధికారులను అదేశించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారుల కరాటే క్రీడ ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంచుతాయి

**నంద్యాల టెక్కె, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** చిన్నారులు చదువుతో పాటు ఆటపాటలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని కరాటే క్రీడ వల్ల బాలబాలికల్లో శారీర ధారుఢ్యం, ఆత్మస్థైర్యం ఇనుమడిస్తాయని లయన్స్ జిల్లా గవర్నర్ రామచంద్రప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం కరాటే సంఘం జిల్లా అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్యక్షులు డా.రవికృష్ణ జిల్లాస్థాయి కరాటే పోటీల ముగింపు ఉత్సవం కార్యక్రమం జరిగింది. రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డిలు మాట్లాడారు. కరాటే సంఘం కార్యదర్శి బాలకృష్ణ అధ్వర్యంలో నిర్వహించిన ఈపోటీల్లో జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. కటాస్, కుమితే విభాగాల్లో వివిధ వయసు క్యాటగిరిల్లో పోటీలు నిర్వహించారు చదువుతో పాటు ఆట పోటీల ద్వారా క్రమిశిక్షన, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను చదువుతో పాటు క్రీడాల్లో కూడ ఉత్సాహంగా పాల్గొనే విధంగా ప్రోత్సాహం ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు బాలకృష్ణ, రంగస్వామి, రాంబాబు, పవన్, వెంకటసుబ్బయ్య, జోత్స్న, హరుణ్, లాల్‌తరుణ్ రామాంజనేయులు, హరిబాబు, రవిచంద్ర, రామకృష్ణ, రాజశేఖర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఏపిలో నివసిస్తున్న కన్నడిగులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి

**హొళగుంద,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తున్న కన్నడిగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కన్నడ యువత సంఘం నాయకులు కాడప్ప,గవిసిద్ద,దొడ్డబసప్ప, పంపన్నగౌడ్‌లు అన్నారు. సోమవారం బళ్లారిలో ఆదోని,హరివాణం,కౌతాళం,హొళగుంద తదితర ప్రాంతాల నుండి గడినాడు కన్నడీగులు భారీ సంఖ్యలో ర్యాలీగా తరలివచ్చి బళ్లారి కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1956లో భాషల వారిగా భూభాగాలు ఏర్పడక ముందు బళ్లారి జిల్లా,అనంతపురం,కర్నూలు జిల్లాల సరిహద్దులో ఉన్న ఆదోని,ఆలూరు,రాయదుర్గం,మడకశిర తాలుకలుగా ఏర్పడ్డాయన్నారు. భాషల వారిగా ప్రావిన్సుల ఏర్పాటు సమయంలో పావగడ అనే ఒక తాలుక కోసం నాలుగు తాలుకలు ఆంధ్రప్రదేశ్‌కు విడిచిపెట్టడం ఓ చారిత్రాత్మకంమన్నారు. ఆరున్నర దశాబ్దాలు గడుస్తున్నా మమల్ని మనస్ఫూర్తిగా కలిపే పనిని తమ ప్రభుత్వాలు ఏమీ చేయడం లేదని నాటి నుండి నేటివరకు కన్నడ భాష సంస్కృతి మనుగడకు కృషి చేస్తూనే వున్నామన్నారు. గతంలో మన రాష్ట్రంలో వందల సంఖ్యలో కన్నడ పాఠశాలలు ఉండేవని ఇప్పుడు అనంతపురం,కర్నూలు జిల్లాల్లో 40ప్రాథమిక పాఠశాలలు,5 సీనియర్ ప్రాథమిక పాఠశాలలు,17ఉన్నత పాఠశాలలు మొత్తం 62కన్నడ పాఠశాలలు ఉన్నాయని ఈ పాఠశాలలో దాదాపు 12వేలకు పైగా విద్యార్థులు కన్నడ విద్యాభ్యాసం చేస్తున్నారన్నారు. కొన్ని ప్రాంతాల్లో కన్నడ విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు పాఠశాలలు లేకపోవడంతో అనివార్య పరిస్థితుల నడుమ కర్ణాటకకు వస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో కన్నడ విద్యాభ్యాసం ఉంటే హాస్టళ్లలో అడ్మిషన్లు ఇవ్వడం లేదని,స్కాలర్‌షిప్‌లు రావడం లేదని విద్యార్థులు వాపోతున్నారన్నారు. ఉన్నత చదువులు,సాంకేతిక విద్య,వృత్తి విద్యలో సీట్లు ఇవ్వడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కన్నడ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదన్నారు. వారు విదేశీ కన్నడీగులు,సరిహద్దు కన్నడీగులు కాదు ఆశాజనక పరిణామం ఏమిటంటే ఈ నెల 23-2-2023న కన్నడ భాష సమగ్రాభివృద్ధి బిల్లు 2022న శాసనసభలో రాష్ట్రంలో కన్నడీగులకు ఉన్నత విద్య,సాంకేతిక విద్య,వృత్తి విద్యలో వారికి రిజర్వేషన్లు కల్పించాలని వారు పేర్కొన్నారు.



## మార్చి4న హజరత్ సయ్యద్ మోయినుద్దీన్ ఖాద్రీ ఉరుసు

**ఆదోని రూరల్,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎస్ కొండాపురంలో వెలసిన ఉరుసె షరీఫ్ హజరత్ సయ్యద్ షాహ్ మోయినుద్దీన్ ఖాద్రీ(గొర్రెల తాత) ఉరుసు మహోత్సవం మార్చి 4వ తేదీన జరుగునని దర్గా నిర్వాహకులు షేక్ అక్తర్ భాషా ఖాద్రీ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 3న శుక్రవారం గంధం,4న ,శనివారం ఉరుసు,5న ,ఆదివారం జియారత్ కార్యక్రమాలు జరుగునని తెలిపారు. గంధం రోజు రాత్రి అన్నదానం జరుగునని అలాగే ఉరుసు రోజు మద్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరుగునన్నారు. శుక్రవారం గంధం సాయంత్రం బైచిగేరి నుండి బయలుదేరి దర్గా షరీఫ్‌కు చేరునని తెలియజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకోవాలన్నారు.

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

**ఆలూరు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** పిడిఎఫ్ బలపరుస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి,పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు,డివైఎఫ్ఐ ఆద్వర్యంలో సోమవారం ఆలూరులో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కెపి నారాయణస్వామి మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం,ఉపాధ్యాయ సమస్యలపై,పరిశ్రమల ఏర్పాటు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పాటు,భృతి కూడా కల్పించాలని ప్రభుత్వాలపై దశలవారిగా ఆందోళనలు చేశారని అటువంటి ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పోరాడే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించి పెద్దల సభకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షాకీర్,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా,గోపాల్,గోవర్ధన్ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ ఎన్నిక సునాయసం

**-మాజీ ఎమ్మెల్యే ఎస్వీ**



**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంధ్రనాథ్‌రెడ్డి విజయం సులభతరం కానుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఈగెలుపుకు దోహదం చేస్తాయని మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎమెల్సీ అభ్యర్థి విజయం కోసం 1వ వార్డులోని నాగరేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా రవీంద్రారెడ్డి బావ కుమారస్వామిరెడ్డితో కలిసి ప్రచారం చేపట్టారు. వారు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు 1.35 లక్షల ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిన ముఖ్యంమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈఎమ్మెల్సీని గెలిపించుకొని ముఖ్యమంత్రికి కానుకగా ఇద్దామన్నారు. టిడిపి పార్టీ చేసే చౌకబారు అరోపణలు యువత తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కమలా కళానికేతన్ సాహితీ సంస్థ వార్షికోత్సవం

**పత్తికొండ,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక గ్రంధాలయంలో అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ అధ్యక్షతన కమలా కళానికేతన్ సాహితీ సంస్థ 37వ వార్షికోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మొదట రచయిత్రి రామలింగమ్మ,జ్యోతి ప్రజ్వలనతో వార్షికోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పుస్తకావిష్కరణ జరిగింది. కవి,రచయిత సవ్వప్ప గారి ఈరన్న రచించిన 65వ పుస్తకం పల్లెలు నాడు-నేడు అనే పుస్తకాన్ని ఈశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. డిగ్రీ కళాశాల తెలుగు ఉపన్యాసకులు వెంకటేశ్వర యాదవ్ సమీక్షించారు. విశ్రాంత మండల రెవెన్యూ అధికారి షేక్‌షావలి వారి సతీమణి అమీనా బికి ఈ పుస్తకాన్ని అంకితమిచ్చారు. ఈ వార్షికోత్సవంలో రచయిత నల్లారెడ్డి మరియు అనేక మంది కవులను,రచయితలను,రంగస్థల నటులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్,ఈశ్వరప్ప,రంగన్న, కాశీమ్‌శెట్టి,పుల్లయ్య,ఉమాపతి, నాగరత్నమ్మ తదితరులున్నారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి

**మద్దికెర,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ దగ్గర గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు మృతుని వయసు 45సం॥లు పైన ఉండవచ్చని మొహం చిట్లిపోవడంతో గుర్తించడం కష్టంగా ఉందని అగ్రహారం గ్రామానికి చెందిన వ్యక్తిగా నమూనాలు ఉన్నాయని మరింత సమాచారం కోసం కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు.

## పేదప్రజలకు అండగా ఆర్డీటి సంస్థ

**- నగరడోనలో ఆర్డీటి సంస్థ కట్టిన 25ఇండ్ల గృహప్రవేశం**

**- ఆర్డీటి సంస్థ యాజమాన్యంకు ఘనస్వాగతం పలికిన గ్రామస్తులు**



**చిప్పగిరి,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** పేదప్రజలకు ఫాదర్ ఫెర్రర్ స్థాపించిన ఆర్డీటి సంస్థ అండగా నిలబడుతుందని ఆర్డీటి ఆర్.డి రామేశ్వరి,ఎటిఎల్ హనుమంతప్ప,మండల కోఆర్డినేటర్ లింగారెడ్డిలు అన్నారు. సోమవారం నగరడోన గ్రామంలోని ఎస్‌సి కాలనీలో ఆర్డీటి సంస్థ వారు 25ఇండ్లను నిర్మించి ఇచ్చారు. గృహప్రవేశాలను పాదర్ ఫెర్రర్ యాజమాన్యం అయినటువంటి 45మంది సభ్యులతో అంగరంగ వైభవంగా గృహప్రవేశాల కార్యక్రమం నిర్వహించామన్నారు. వారు వచ్చిన సందర్భంగా కాలనీవాసులందరు కూడా వారికి పూలదండలు వేసి ఘనంగా మేళతాళాలతో డాన్సులు చేస్తూ స్వాగతం పలికారు. కాలనీ అంతా కూడా ఒక పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త నాగేంద్ర,ఎమ్మెస్ ఎస్‌టిసెల్ వెంకటేశులు,శీను,గంగాధర్ పాల్గొన్నారు.

## త్యాగధనులు సౌర్యవీరులను స్మరించుకొని వారి అశయాలు కొనసాగిద్దాం

**- రేనాటి సూర్యచంద్రుల సంస్మరణ సభ....**

**నంద్యాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** బ్రిటీష్ సామ్రాజ్యంలో ప్రధమ స్వాతంత్ర్య సమరబీజం నాటి ఎదురొడ్డి, పోరాడిన వీరోదత్తుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విప్లవగర్జనలకు అలనాడు కరువు కాటకంలో సైతం పేద ప్రజలకు ఎన్నో ఉచిత కార్యక్రమాలు చేపట్టి కలియుగ దానకర్ణుడుగా పేరుగాంచిన బుడ్డా వెంగళ్‌రెడ్డిలైన రేనాటి సూర్యచంద్రులను స్మరించుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అంతర్జాతీయ శాస్త్రవేత్త డా.కె.రవీంద్రనాథ్, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.రామకృష్ణారెడ్డి, కళారాధణ సాంస్కృతిక సంస్థ కార్యదర్శి డా.రవికృష్ణ సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డా.గెలివి సహాదేవుడు, పల్లెటి కులశేఖర్, డా.ఉదయ్‌శంకర్‌లు పేర్కొన్నారు. సోమవారం వివేకానంద అడిటోరియంలో రేనాటి సూర్యచంద్రుల సంస్మరణ సభ నిర్వహించారు. లలితకళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య రచించిన రేనాటి చంద్రులు పుస్తకాన్ని అతిధులు అవిష్కరించారు. మన్‌కీబాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోధీచే ప్రశంసలు అందుకున్న కవయిత్రీ విజయదుర్గాను ఘనంగా సత్కరించారు. భారత తపాలాశాఖ రూపొదించిన బుడ్డా వెంగల్‌రెడ్డి ప్రత్యేక తపాలా కవర్‌ను విడుదల చేశారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో కర్నాటి రామకృష్ణారెడ్డి, తెలుగు పండితులు అన్నెం శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఓబులపతి, రఫీ, కృష్ణారెడ్డి, పోచా ఈశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి, కొప్పుల ప్రసాద్, కవి రిటైర్డు తెలుగు పండితుడు లద్దగిరి నీలకంఠమాచారి, శేషఫణి, బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రీతి మరణానికి కారణమైన నింధితులను శిక్షించాలి

**హొళగుంద,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** డాక్టర్ ప్రీతి మరణానికి కారణమైన నింధితులను కఠినంగా శిక్షించాలని టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్ష,కార్యదర్శులు నాగరాజు,మల్లికార్జున,సురేష్‌శెట్టిలు డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ రాగింగ్ పెనుభూతంతో ఆత్మహత్యానికి పాల్పడి గత ఐదురోజులుగా నరకయాతన అనుభవించి మృత్యువుతో పోరాడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ డాక్టర్ ప్రీతి మృతిచెందడం చాలా భాదాకరమన్నారు. దేశంలో ఏ మహిళకు కూడా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ నింధితుడికి చట్టపరంగా కఠినమైన శిక్ష విధించాలన్నారు. విద్యాలయంలో ర్యాగింగ్ వివక్షత నశించాలన్నారు. విద్యార్థులు జాతి మేలు కోసం ఆలోచనలను చిగురించి మానవత్వం చాటాలన్నారు. ఇలా అమాయక విద్యార్థుల ప్రాణాలు పణంగా పెట్టి ద్రోహులుగా మిగలడం ఎవరికి ప్రయోజనం ఉండదన్నారు. ప్రీతి లాంటి విద్యార్థులు కూడా ప్రాణం ఉన్నంతవరకు పోరాడి గెలవాలన్నారు. నింధితులను కఠినంగా శిక్షించకపోతే దేశంలో ఇలాంటి ఘటనలు పెరిగే అవకాశం ఉందన్నారు.

## గుజరాతి పాలనకు గుడ్‌బై చెప్పండి..కాంగ్రెస్ పార్టీని ఆదరించండి..!

– కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ

**హొళగుంద,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** గుజరాతి పాలనకు గుడ్‌బై చెప్పండి..కాంగ్రెస్ పార్టీని ఆదరించండి..అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మార్లమడికి,హొళగుంద,సులువాయి గ్రామాల్లో హాథ్ సే హాథ్ (చేయిచేయి కలుపుదాం) జోడో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రైతు కుటుంబాలు అత్యధికంగా అప్పుల పాలైన రాష్ట్రాల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నంబర్‌వన్ స్థానాన్ని ఆక్రమించిందని రైతు కుటుంబాలపై ఎక్కువ అప్పులున్న రాష్ట్రాల్లో ఏపి ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. అలాగే పెట్రోల్,డీజిల్ అత్యధికంగా పన్నులు విధిస్తున్న రాష్ట్రంగా ఏపి మొదటి స్థానం మరియు నేచురల్ గ్యాస్‌పై 14శాతం నుంచి 24శాతం పెంచడంతో సామాన్యులపై ఏకంగా రూ.627కోట్ల భారం పడిందని పేర్కొన్నారు. పేదలందరికి ఇల్లు కట్టిస్తామని చెప్పి మాట తప్పారు ఏడాదికి 5లక్షల ఇళ్ల నిర్మాణం చేపడతామని నమ్మకంగా చెప్పి మూడున్నరేళ్లలో వందల సంఖ్యలో కూడా నిర్మాణాలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిప్పగిరి మండల అధ్యక్షులు దేగులపాడు మంజునాథ్,కరెంటు గోవిందు, చిప్పగిరి వినోద్‌కుమార్,కత్తి రామాంజనేయులు,సతీష్,మహేష్, నవీన్ తదితరులున్నారు.

## తలనీలాల బహిరంగ వేలం

**గడివేముల, ఫిబ్రవరి27, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలో భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ మూలపెద్దమ్మ దేవస్థానం నంద 23-03-23 నుంచి 24-04-23వ తేదీ జరిగే ఉగాది పండగ సందర్భంగా దేవస్థాన ప్రాంగణం నందు భక్తులు మొక్కుబడితో సమర్పించుకొను కేశఖండ తలనీలాలకు 02-03-23వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని సోమవారం ఓ ప్రకటనలో ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్ తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు ముందుగా రూ.10 వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని, హిందూ దేవదాయశాఖ చట్టం 30/87 మేరకు లోబడి వేలంపాట నిర్వహిస్తామన్నారు. ఈ విషయాన్ని పాటదారులు గమనించాలన్నారు.


## పార్టీలలో కనుమరుగవుతున్న మాజీ ప్రజా ప్రతినిధులు

**మద్దికెర,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** పార్టీలకు వెన్నెముక కార్యకర్తలు..తర్వాత ప్రజాప్రతినిధులే..అయితే మద్దికెర మండలంలో ఎంతోమంది ఆప్యాయత.. అనుబంధం..అభిమానం..ఉండే ప్రజాప్రతినిధులు ఉంటారు. పార్టీని చూసి కొందరు..వ్యక్తి వ్యక్తిత్వాన్ని చూసి మరికొందరు..ఆ వ్యక్తిని ప్రజాప్రతినిధిగా ఎన్నుకుంటారు. మండలంలో ఓ పార్టీకి చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధురాలు, ఆమె భర్త మరో పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ మండలాన్ని అభివృద్ధి చేసి అత్యంత జనాకర్షణ కలవారు. వీరిని గత కొద్దిరోజుల నుండి దూరం చేయడం జరిగింది. మండలంలో రెండు పార్టీలు అత్యంత ప్రజాధారణ గలవి. శాసనసభ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. అయితే ఇలాంటి మంచి ప్రజాధారణ కలిగిన మాజీ ప్రజాప్రతినిధులను పట్టించుకోకుండ ఉండడం ఎంతవరకు సమంజసమని వారి అభిమానులు అంటున్నారు. ఎన్నికలు ఐదు నెలల దగ్గరకు వచ్చినప్పుడు అందర్ని కలుపుకుని పోతాం అంటారు. అప్పుడు వీరు భాద్యతగా పార్టీ కోసం వ్యవహరిస్తారా..?ముక్కు మొహం తెలియని ఎంతోమంది పార్టీ అధికారంలోకి వస్తేనే వస్తారు..పార్టీ పోతేనే పోతారు..అలాంటి వారు ముఖ్యమో..పార్టీ తరుపున పని చేసి ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు ముఖ్యమా.. గుర్తించాలని అంటున్నారు. ఇరు పార్టీల కార్యకర్తలు ఎంపిపి,ఎంపిటిసి,సర్పంచ్, వార్డుమెంబర్లు మాజీ అయినంత మాత్రన వారిని పార్టీ పెద్దలు మూలన పెట్టడం ఎంతవరకు సమంజసం. వీరిని కలుపుకుని పోతే ఓటు బ్యాంకు పెరగడంతో పాటు అటుఇటుగా ఉన్న ఓటమి అభ్యర్థులు గెలుపు దిశగా ప్రయాణించే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని వారి అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా వీరిని వాడుకుంటారో..వదిలేస్తారో..మరి కొన్ని నెలల్లోనే చూడగలం.

## మునిస్వామి,చోకస్వామిలను దర్శించుకున్న వైకుంఠం మల్లికార్జున

**హొళగుంద,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నెరణికి తాండలో వెలసిన శ్రీ మునిసా ్వమి,చోకస్వామిలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి,ఆలూరు నియోజకవర్గ తెదేపా మాజీ ఇంచార్జ్ వైకుంఠం మల్లికార్జునచౌదరి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండ్రోజుల క్రితం జరిగిన రథోత్స వం,కుంభోత్స వ కార్యక్రమానికి అందుబాటులో లేనందున సోమవారం స్వామివార్లను దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. తెదేపా నాయకుడు రాజేష్ నాయక్ ఆహ్వానం మేరకు స్వామి వార్లను దర్శించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కోసం రూ.10వేలను ఆలయ నిర్వాహకులకు అందచేశారు. ఈయన వెంట హొళగుంద మండల టిడిపి సీనియర్ నాయకులు సిద్ధప్ప,ఎర్రిస్వామి,జహీర్, నెరణికి గ్రామ తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికి పని కల్పించాలి



**ఆదోని రూరల్,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికి 200రోజులు పని కల్పించి రోజుకు రూ.600లు వేతనం ఇచ్చి వలసలు నివారించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబీరసూల్ డిమాండ్ చేశారు. సోమవారం వలసలు నివారించాలని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు నబీరసూల్,కృష్ణలు మాట్లాడుతూ ఆదోని డివిజన్ పరిధిలోని ప్రతి గ్రామంలో ఉపాధి లేక వలసలు వెళుతున్నారన్నారు. వలసలు నివారించి ప్రతిఒక్కరికి పని కల్పించాల్సిన అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం భాదాకరమన్నారు. పెరుగుతున్న నిత్యావసరాలకు అనుగుణంగా ప్రతి కార్మికుడికి రూ.600లు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలీకి పని కల్పించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని,పనిచేసే ప్రాంతాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు మద్దిలేటి, బసాపురం గోపాల్,నరసింహులు,నాగన్న,నాగరాజు,రమేష్,గోపాల్,సిద్దయ్య, భాస్కర్‌యాదవ్ తదితరులున్నారు.

## ప్రాథమిక పాఠశాలల నిర్వీర్యానికి ప్రభుత్వానిదే భాద్యత

– ప్రజా సంఘాల నాయకులు బి వీరశేఖర్,ఎం నరసారావు

**దేవనకొండ,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** ప్రాథమిక పాఠశాలల నిర్వీర్యానికి ప్రభుత్వానిదే భాద్యత అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్,ఏఐటియుసి మండల గౌరవ అధ్యక్షులు ఎం నరసారావులు అన్నారు. సోమవారం దేవనకొండలోని స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నందు పట్టభద్రుల సమావేశం సిఐటియు నాయకులు అశోక్ అధ్యక్షతన జరిగింది. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయం కోసం విస్తృత ప్రచారం చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అశాస్త్రీయంగా అమలు చేస్తున్నటువంటి 3,4,5 తరగతుల విలీనం వల్ల ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యమై విద్యవ్యవస్థకు ప్రమాదం పొంచి ఉందని దీనికి ప్రభుత్వమే భాద్యత వహించాలన్నారు. తక్షణమే తరగతుల విలీనాన్ని ఉపసంహరించాలన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాడు-నేడు కార్యక్రమంతో మొదటి విడతలో ప్రాథమిక పాఠశాలలను అందంగా తీర్చిదిద్దుకున్నామని ఆ సంతోషం ఆవిరయ్యే విధంగా ప్రభుత్వం 3,4,5 తరగతులను దగ్గర ఉన్న హైస్కూల్‌లో విలీనం చేసి ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసిందని విమరి ంచారు. ఈ విధానం వల్ల రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4000ప్రాథమిక పాఠశాలలు మూతబడే



మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రమాదం ఉందన్నారు. భవిష్యత్తులో ఉపాధ్యాయ నియామకాలు డిఎస్‌సి వేసే అవసరం కూడా ఉండదని తెలిపారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు సిపిఎస్ రద్దు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టామని వారంలోపు రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేస్తామన్న ప్రభుత్వం ఇంతవరకు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిస్థితులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి తరగతుల విలీనాన్ని ఉపసంహరించుకోవాలని అలాగే విద్యావ్యవస్థ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు యూసుఫ్ భాష,నెట్టేకల్,మధు,భాస్కర్,చంద్ర, రామాంజనేయులు, సూరి, సంజన,శ్రీరాములు,బడేసాహెబ్, రామాంజి, మహేంద్ర, విద్యార్థి,యువజన ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



**వెలుగోడు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న పశ్చిమ రాయలసీమ అభ్యర్థిగా పోటీస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని టి.డి.పి. మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కలాం కోరారు. సోమవారం పట్టణంలోని కళాశాలలు, పాఠశాలలో నాయకులు ప్రచారం నిర్వహించారు. వైకాపా అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వారు వివరిస్తు మద్దతు ఇవ్వాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్.శంకర్‌రెడ్డి, వాసం పుల్లయ్య, చంద్ర శంకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించండి



**నందికొట్కూరు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి నాయకులు కోరారు. సోమవారం మాజీ ఎం.పి.పి. వీరం ప్రసాద్‌రెడ్డి, ఐటిడిపి ముర్తుజావలి పట్టణంలోని నవనంది హైస్కూల్‌తో పాటు పలు ప్రైవేట్ పాఠశాలలో ప్రచారం నిర్వహించి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాంగోపాల్‌రెడ్డికి ప్రాధాన్యత ఓటు గెలిపించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పగిడ్యాల మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్‌రెడ్డి, ధర్మారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాదిలింగేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.3లక్షలు

**హాలహర్వి,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** మండలంలోని గూళ్యం గ్రామంలో శ్రీ గాదిలింగేశ్వర స్వామి జోడు రథోత్స వాల సందర్భంగా సోమవారం దేవాదాయ శాఖ ఈఓ రాధాకృష్ణ, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గాదిలింగేశ్వర స్వామి హుండీని లెక్కింపు చేశారు. ఈ హుండీ లెక్కింపులో హుండీ ఆదాయం రూ.3లక్షల12వేలు వచ్చినట్లు ఈఓ రాధాకృష్ణ విలేకర్లకు తెలిపారు. ఈ హుండీ ఆదాయాన్ని దేవాలయ అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తామని ఆయన తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు బజారప్ప,లింగమల్లప్ప,పూజారి మల్లన్న,పోలీసులు గోవర్ధన్,విజయ్‌కు మార్, రాజశేఖర్, మహిళా పోలీసులు శాంతి,హైమావతి,వాణి తదితరులున్నారు.

## తెదేపా మైనార్టీ నాయకుడు మృతి భాదాకరం



**హొళగుంద,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మైనార్టీ నాయకుడు నేమకల్ యూసుఫ్ మృతి భాదాకరమని టిడిపి మాజీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పంపాపతి,దిడ్డి వెంకటేష్‌లు అన్నారు. సోమవారం మైనార్టీ నాయకుడు నేమకల్ యూసుఫ్ మృతిచెందడంతో ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తెదేపా పార్టీ బలోపేతం కోసం అహర్నిషలు కృషి చేశారన్నారు. యూసుఫ్ మృతి తెదేపా పార్టీకి తీరని లోటన్నారు. యూసుఫ్ కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. యూసుఫ్ కుటుంబానికి తెదేపా ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జుమ్మా సలీం,షాలీ యూసుఫ్,యువ నాయకులు మంజునాథ్‌గౌడ్,సాయిభేష్,అంజి,పీరన్న తదితరులున్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

:- సర్పంచ్ పార్వతి,వైసిపి నాయకులు సోము

**ఆలూరు రూరల్,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో మూసానపల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ ఎంబి పార్వతి,వైసిపి నాయకులు సోములు అన్నారు. సోమవారం వైసిపి నాయకులు సోము మూసానపల్లిలో వాటర్‌మెన్ కాత్రికి గాదికి పంచాయతీ తరుపున వేతనం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తమ వల్ల కానిపక్షంలో మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపుతామన్నారు. వేసవికాలం కావడంతో గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండ జాగ్రత్త పడతామన్నారు. గ్రామస్తులు కూడా వేసవిలో నీటిని వృధా చేయకుండ పొదుపుగా వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఉల్తెప్ప,వాలంటరీలు పాల్గొన్నారు.



## ఓటర్లజాభితాను ప్రకటించిన పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి



**పగిడ్యాల, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** అధికారుల ఆదేశాలమేరకు ఓటర్లజాభితాను పగిడ్యాల గ్రామపంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి సోమవారం మండల అభివృద్ధి కార్యాలయంవద్ద విడుదల చేశారు. ఏవరైనా ఓటర్లు తమ పేర్లను పరిశీలించుకోవచ్చని అన్నారు. పగిడ్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని 9వవార్డు సభ్యులు గుంపుల ఈశ్వరయ్య రాజీనామా చేశారు. దీంతో వార్డు మెంబరు ఖాళీఏర్పడింది. 9వవార్డులో 545మంది ఓటర్లు ఉన్నారనీ ఓటర్లు తమపేర్లను పరిశీలించుకోవచ్చని పంచాయితీ కార్యదర్శి తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామసచివాలయం -2, మండల అభివృద్ధి కార్యాలయాల నోటీసు బోర్డులో ఓటర్లజాభితాను అందుబాటులో ఉంచామనీ పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి తెలిపారు.

## టిడిపి ఎమ్మెల్సీకి మద్దతుగా ఇంటింటి ప్రచారం



**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** టిడిపి ఎమ్మెల్సీకి మద్దతుగా భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డికి ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం ప్రారంభించారు.ఇందులో భాగంగా 44వ వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు లిస్టు వేరిఫికేషన్ చేసుకుంటూ వున్న వారికి వారి గుర్తుకు ఓటువేయాలని తెలుపుకుంటూ ప్రచారం కొనసాగించారు. ఖచ్చితంగా టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఆయన చేసి పలు కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తు ఓట్లు అడగడం జరుగుతుంది. ఇందులో భాగంగా టిడిపి మహిళా అధ్యక్షురాలు చంద్రకళాబాయి పాల్గొన్నారు. క్లస్టర్ ఇంచార్జీ చంద్రశేఖర్, ప్రభాకర్, భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి మేనల్లుడు తెలుగు యువత అధికార ప్రతినిధి వినయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ సౌకర్యం లేని కళాశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** స్థానిక కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో ఇంటర్మీడియట్ ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల్లో ప్రాక్టికల్స్ పేరుతో విద్యార్థుల నుండి రూ.3000ల వరకు అధికంగా వసూలు చేస్తున్నారని రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమణలు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల్లో ప్రైవేట్ కళాశాలల్లో ఎలాంటి ల్యాంబ్ సౌకర్యం లేవని అలాగే జిల్లా నారాయణ, చైతన్య కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారిక గురువయ్యశెట్టికి వినతిపత్రం అందజేశారు. కార్య క్రమంలో నాయకులు నరేష్, విష్ణు, రాము, అయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మైపర్‌లో ఎపీటిఐ ఉమెన్స్ ఫోరం లాంచ్



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని మైపర్ ఫార్మసీ కళాశాల యందు ఏపీటిఐ ఉమెన్స్ ఫోరం లాంచ్ సోమవారం మహిళా సాధికారత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ డా.విజయ జ్యోతి, మైపర్ ఫార మ్సీ కళాశాల అనంతపురం పాల్గొనడం జరిగింది. ఈకార్య క్రమం కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాలకు చెందిన ఫార్మసీ కళాశాలల యొక్క మహిళా అధ్యాపకరాలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో అనేక సాంస్కృతిక, ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన అధ్యాపకులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల యొక్క అకాడమిక్ డైరెక్టర్ డా.స్టిల్లా సతీష్, కళాశాల యొక్క ఏపీటిఐ కో-ఆర్డి నేటర్, కళాశాల ప్రిన్సిపాల్ డా.రవికుమార్‌రెడ్డి,వైస్ ప్రిని ్సపాల్ డా.సురేష్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్‌సి మోర్చ ఆధ్వర్యంలో బిజెపి ఎమ్మెల్సీ ప్రచారం



**కర్నూలు రూరల్,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్ర గెలుపుకై కర్నూలు జిల్లా అధ్యక్షులు పోలంకి రామస్వామి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ ఆఫీస్, డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఎస్‌సి మోర్చ అధ్యక్షులు గుడిసె దేవానంద్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో విఫలమైందన్నారు. కనీసం ఉద్యోగస్తులకు మొదటివారంలో కూడ జీతభత్యాలు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉందని మరోవైపు కేంద్రప్రభుత్వం భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయక ఉచిత పథకాలకు సిఎం జగన్ పేరు వారి తండ్రి రాజశేఖర్‌రెడ్డి పేరు పెట్టుకుని మురిసిపోతున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి ఎటువైపు పోతుందో పట్టభద్రుల ఓటర్లు అందరు గమనించాలని ఒక్కసారి కేంద్రంలో బిజెపి చేస్తున్న అభివృద్ధిని చూసి మొదటి ప్రాధాన్యత ఓటు నగరూరు రాఘవేంద్రకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శి,కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ మీసాల ప్రేమ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వర్మ,జిల్లా ఎస్‌సి మోర్చ అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర మహిళా మోర్చ కార్యదర్శి గీతామాధురి,జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు మాలతి,మద్దిలేటి, చిలకల రాఘవేంద్ర,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర అందిస్తున్నాం

- పౌరసరఫరాల డిఎం షర్మిల

**చిప్పగిరి,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** రైతులు పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధరను కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని పౌరసరఫరాల శాఖ డిఎం షర్మిల,తహశీల్దార్ లక్ష్మీనారాయణ,ఏఓ ఆనంద్‌లు అన్నారు. శనివారం నగరడోన,రామదుర్గం గ్రామాల్లో 7మంది రైతుల వద్ద నుండి ప్రభుత్వం 230క్వింటాళ్ల జొన్నలను కొనుగోలు చేసింది,సోమవారం ఆ రైతులకు చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా డిఎం షర్మిల మాట్లాడుతూ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు జొన్నలను పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో జొన్నల కొనుగోలును ప్రారంభించిందన్నారు. రైతుల వద్ద నుండి ప్రభుత్వం జొన్నలను కొనుగోలు చేయాలంటే రైతులు తప్పనిసరిగా ఈక్రాప్ నమోదు చేసుకుని ఈకెవైసి పూర్తి చేసి ఉండాలని అన్నారు. జొన్నలు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ఉండేలా రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రభుత్వం కొనుగోలు చేసే దాన్యంపై హమాలీ ఖర్చు,ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు అన్ని ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసిన 24గంటల్లోనే రైతులకు చెక్కులను పంపిణీ చేశామని,దీనివల్ల రైతులకు ప్రభుత్వం డబ్బులను ఆలస్యంగా అందచేస్తుందని అపోహ,సందేహం అన్ని తొలగిపోతాయని గుర్తు చేశారు. రైతులు ఆధార్,బ్యాంక్ అకౌంట్ నందు ఒకే విధంగా పేరు ఉండేలా చూసుకోవాలని అలా లేకపోతే కొన్ని టెక్నికల్ సమస్యల వల్ల చెక్కుల పంపిణీ ఆలస్యం అయ్యే సమస్య ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ నశ్రీన్,విఆర్ఓ కిష్టప్ప,విఓఏ సునీత,లింగారెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## గోకులం డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదు



**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మినీ గోకులం డబ్బులు రైతులకు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అప్పులపాలు చేసిందని ఏపీ రైతు సంఘం జిల్లాకార్యదర్శి కె జగన్నాథం మినీ గోకులం రైతుల పోరాట కమిటీ అధ్యక్షులు రామాంజులు నాయక్ అన్నారు. సోమవారం కర్నూలు సిఆర్ భవన్‌లో మినీ గోకులం ఊరురా పశుగ్రాసం రైతులు జిల్లా కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ పాలనలో మినీ గోకులం ఊరురా పశుగ్రాసం పథకాన్ని ప్రారంభించారు. ఈపథకం మంచిదని అధికారులు రైతులను ఒప్పించి పశువులకు షెడ్లు నిర్మించుకోమని చెప్పారు. ఒకషెడ్డుకు 6 పశువులు ఉండాలి. రైతులు అప్పులు చేసి షెడ్లు నిర్మించుకున్నారు. ప్రతిఊరికి పశుగ్రాసం అందించాలని పశుగ్రాసం పెంచమన్నారు. రైతులు కష్టపడి బోరుబావుల దగ్గర గడ్డిపెంచారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు డబ్బులు విడుదల చేయకుండా టిడిపి పథకాలన్ని అటకెక్కించారన్నారు. చివరికి రైతులు బలిపశువులయ్యారని విమర్శించారు. జిల్లాలో ఇలాంటి పథకాల ద్వారా పాడిపరిశ్రమ ద్వారా ఉపాధి పొందాలని చూస్తే చివరకు జగన్ యొక్క కక్షసాధింపు చర్యతో రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. సమావేశంలో కర్నూలు, కల్లూరు, కృష్ణగిరి, వెల్దుర్తి, కోడుమూరు, మంత్రాలయం, నందవరం, ఆధోని, ఆలూరు ప్రాంతాల నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణ సుభాన్, బాష వెంకటేష్, లక్ష్మీదేవి, శ్రీనివాసులు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలకు భూములివ్వాలి - ఎమ్మార్పీఎస్ఎస్



**బేతంచెర్ల,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలకు ప్రభుత్వం కుటుంబానికి ఐదెకరాల చొప్పున ప్రభుత్వ భూములను పంచాలని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టీఎం రమేష్ మాదిగ ,మండల కమిటీ అధ్యక్షులు నత్తి సత్యం మాదిగ,మద్దిలేటి మాదిగ,మాధవ స్వామి మాదిగలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్,డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ల విగ్రహాలకు పూలమాలలువేసి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేద దళిత కుటుంబాలు ఆర్థికంగా,సామాజికంగా చితికిపోతున్నయన్నారు.ప్రతి కుటుంబానికి ఐదెకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడం వల్ల ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా జీవనోపాధి లభిస్తుందన్నారు.అలాగే దళిత వర్గాలకు చెందిన పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవడానికి అవకాశాలు ఉంటాయన్నారు.భూమి కేటాయింపు ద్వారా దళిత కుటుంబాల్లో ఆర్థిక స్వావలంబన పెంపొందేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయని వారన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రతి నిరుపేద దళిత కుటుంబానికి ఐదెకరాల భూమిని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పి.రాము మాదిగ,కోఆర్డినేటర్ యల్ల రాజుమాదిగ,మండల సెక్రటరీ లక్ష్మన్న మాదిగ,పట్టణ అధ్యక్షులు రాజు మాదిగ,పెండేకల్ గ్రామ అధ్యక్షులు పి.లక్ష్మన్న మాదిగ,గూటుపల్లె మద్దయ్య,మండల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీని గెలిపించండి

### - జిల్లా టీడీపీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కోడుమూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలల్లో తెలుగుదేశం పార్టీ మద్దత్తుతో బరిలో దిగిన భూమిరెడ్డి రామోగోపాల్‌రెడ్డిని గెలిపించాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం కోడుమూరులోని టీడీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో ఎమ్మెల్సీ ఎన్నికలపై విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన పోవాలంటే ఎమ్మెల్సీ ఎన్నికలతో తగిన గుణపాఠం ఇవ్వాలని కోరారు. వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు, ఉపాధ్యాయులు, ఉదో ్యగల సైతం ప్రశాంతత కరువైందన్నారు. అధికార పార్టీ మంత్రులు,ఎమ్మెల్యేలు అంతా దౌర్జన్యాలు, అక్రమ సంపాదనలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారని, వారికి గత నాల్గేళ్ల పాలనలో వారికి ప్రజలకు సురిక్షిత పాలన అందించిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో విచ్చల విడిగా మట్టి,ఇసుక, మట్కా,పేకాటలను ఆడిస్తూ ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని విమర్శించారు. ఇలాంటి తుగ్లక్ పాలనకు కాలం చల్లే రోజులు దగ్గర పడ్డాయని, రాష్ట్రంలో మళ్లీ తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం వస్తే తప్ప రాష్ట్రం బాగుపడే పరిస్థితులు లేవని ఆంధోళన వ్యక్తం చేశారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులను ఓడించి టీడీపీ గెలిపించి ఎమ్మెల్సీ స్థానాలను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు గిఫ్ట ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కోడుమూరు టీడీపీ ఇన్‌చార్జు ఆకేపోగు ప్రభాకర్, గ్రామ సర్పంచ్ భాగ్యరత్న,స్థానిక టీడీపీ శ్రేణులు సీ.బీ లత, కోట్ల కవితమ్మ,కె.మధుసూదన్‌రెడ్డి,కె.యి మల్లికార్జున గౌడ్, గుంతకంటి వేణుగోపాల్‌రెడ్డి, ఆంధ్ర య్య,ఇ.రవీంద్ర,లక్ష్మయ్యశెట్టి,ఎల్లప్పనాయుడు,శేఖర్,బడెసాగౌడ్,చిల్లబండ భాష తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక కెవిఆర్ కళాశాలలో టీడీపీ శ్రేణులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

## ఉరివేసుకొని వివాహిత మహిళ ఆత్మహత్య

**గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మండలంలోని గుడిపాడు గ్రామానికి చెందిన బోయ ఐశ్వరయ్య(23) సోమవారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.వివరాలు ఇలా ఉన్నాయి. ఐశ్వరయ్యతో భర్త రాఘవేంద్రప్రసాద్‌తో గత రేండేళ్ల కింద పెద్దల సమక్షంలో వివాహం అయ్యింది.అయితే రాఘవేంద్రప్రసాద్‌కు ఇది వరకే మరో మహిళతో వివాహం జరిగింది. మొదటి భార్యకు ఇద్దరు పిల్లలు సంతానం కలిగారు. అయితే మొదటి భార్య భర్త రాఘవేంద్రప్రసాద్ పెట్టే వేదింపులకు తాళలేక లేక భర్త నుంచి దూరం అయ్యింది. దీంతో మళ్లీ రాఘవేంద్ర మరో వివాహిత మహిళ ఐశ్వరయ్యతో వివాహం చేసుకున్నాడు. వీరి వివాహానికి ముందే ఐశ్వర్యకు మగ సంతానం ఉంది. ఈ పెళ్లి జరిగి రెండేళ్లు అయ్యింది. ఈమెతో కూడా భర్త సరిగా కాపురం చేయడం లేదని రోజు భార్య భర్తలు తగువులాడుకుంటూ ఉండే వారిని స్థానికులు చెబుతున్నారు. ఈ వేదింపులు తాళలేక సోమవారం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఐశ్వరయ్య ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందన్న విషయం సర్వత్రావ్యక్తం అయి ్యంది. ఈ విషయం తెలుసుకున్న గూడూరు ఎస్సై నరేంద్ర వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

## టీడీపీ కార్యకర్తకు మాజీ ఎమ్మెల్యే బీసీ పరామర్శ



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త,బీసీ కుటుంబ వీరాభిమాని సైకిల్ షాపు బాషా అనారోగ్యంతో సికింద్రబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మరియు పలుకూరు గ్రామానికి చెందిన,మాజీ మండల అధ్యక్షులు అంబాల రామకృష్ణారెడ్డి వైద్యశాలకు వెళ్లి బాషాను పరామర్శించారు.డాక్టర్లను అడిగి బాషా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.బాషా కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించడమే కాకుండా మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

## మహిళ పోలీసులకు ఆదర్శం లలితమ్మ



**కర్నూలు క్రైమ్,ఫిబ్రవరి,27,ప్రభాతవార్త :**-పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులందరకు ట్రాఫిక్ కానిస్టేబుల్ లలితమ్మ ఆదర్శమని ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పీ యుగంధర్ బాబు తెలిపారు.ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అత్యుత్తమ ఉత్సా హ ంతో ఆదర్శంగా ఉంది.41వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ 2023 కు సంబంధించి ఫిబ్రవరి నెల 16 నుండి 19 వరకు నిర్వహించిన పందెంలో 45 ప్లస్ కేటగిరీలో సిల్వర్ మెడల్ సాధించి పోలీస్ మహిళలకు ఆధర్శంగా నిలిచారని తెలిపారు.ఈ సందర భ్ంగా ఆయన ట్రాఫిక్ కానిస్టేబుల్ లలితమ్మను సోమవారం ఎస్సి ఎస్టి సెల్ కార్యాలయం నందు గౌరవప్రదంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎస్సైలు రాజేశ్వరి,ఖాధర్ హెడ్ కానిస్టేబుల్ ఎలీసా తదితరులు పాల్గొన్నారు...

### శాసన మండలి రద్దుకోరి ఎంఎల్‌సి

## ఓట్లు అడగడం సిగ్గుచేటు

### - టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి



**చిలకలడోణ(మంత్రాలయం),ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :**ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శాసన మండలి రద్దుకోరి మరలా మా ఎంఎల్‌సి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించండి అని అడగడం చాలా సిగ్గుచేటని టిడిపి ఇంచార్జ తిక్కారెడ్డి,ఎంఎల్‌సి బిటి నాయుడులు అన్నారు.సోమవారం మండల పరిధిలోని చిలకలోణ గ్రామంలో గ్రాడ్యువేట్ ఎంఎల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి తమ విలువైన ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ గతంలో అనేక హామీలు ఇచ్చి యువతను మోసం చేసిందని విమర్శించారు.గత నాలుగు సంవత ్సరాలుగా కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.రాబోయే కాలంలో యువతకు మంచి భవిష్యత్ కావాలంటే టిడిపి బలపరచిన పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జ ఎల్లారెడ్డి,మాజీ సర్పంచ్ హనుమంతు,చావడి వెంకటేష్,వగరూరు రామిరెడ్డి,విజయరామిరెడ్డి,బిసి సెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, అబ్దుల్‌సాబ్,సూగూరు భాస్కర్‌రెడ్డి,వట్టెప్ప నరసింహులు,మాలపల్లి భీమన్న,ఆచారి,చంద్ర, సల్మాన్‌రాజు,నాగేష్,కృష్ణ,చిదానంద తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అష్టలక్ష్మి వేంకటేశ్వరస్వామికి పూజలు





**కోవెలకుంట్ల,పిబ్రవరి 27,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల ప్టణ శివారుల్లో నూతనంగా నిర్మించిన వేంకటేశ్వరస్వామిలో విగ్రహాల ప్రతిష్టలో యంపి పోచాబ్రహ్మాన ందరెడ్డి పారిశ్రామిక వేత్త జిసిఆర్ సూర్యనారాయణరెడ్డిలు పాల్గొని భక్తి శ్రద్దలతో పూజలు చేశారు. ఇందులో బాగంగా గత మూడు రోజులుగా వెంకటేశ్వర స్వామి నూతన దేవాలయం ప్రారంభోత్స వ కార్యక్రమాలు నిర్వహిస్తునా ్నరు మార్చి 1వ తేదికితో ఉత్స వాలు ముగియనున్నాయి.అందులో బాగంగా సోమవారము దేవాయలయంలో గణపతి,పూజ, హోమం, ప్రాత:కాల పూజ,లు నిర్వహించారు అనంతరము యంపి పోచా బ్రహ్మానందరెడ్డి, జసిఆర్ సూర్యనారాయణరెడ్డి రాగా అష్టలక్ష్మికళ్యాణము, వెంకటేశ్వర కళ్యాణము, మహానందీశ్వర, విశాలాక్ష్మి,లింగనాగేశ్వర, సిద్దేశ్వర, నవగ్రహాలకను ప్రతిష్టించి పూజులు చేశారు ఈ పూజల్లో యంపి పాల్గొని భక్తి శ్రద్దలతో పూజలు చేశారు అనంతరము గ్రామోత్స వము నిర్వహించారు.

## శ్రీశైల మల్లన్న చల్లంగా చూడవయ్యా

### -పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

### - శ్రీశైల భ్రమరాంబికస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీదేవితో కుటుంబసభ్యులు.



**వెల్దుర్తి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :** శ్రీశైల మల్లన్న ప్రజలందరిని చల్లంగా చూడవయ్యా అంటూ పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి వేడుకున్నారు.శ్రీశైల భ్రమరాంబికస్వామి వార్లను సోమవారం ఆమె కుటుంబసమేతంగా దర్శించుకున్నారు.ఆలయానికి చేరకున్న ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో పూజాకార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రప్రజలందరికి సుపరిపాలన అందించే జగనన్న,కుటుంబసభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండేలా మీ ఆశీస్సు లు ఉండాలని శ్రీశైల భ్రమరాంబికస్వామిని మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో కంగాటి వాసంతమ్మ,బూర్గల సర్పంచ్ భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీసర్వే వేగవంతం

### - పత్తికొండ ఆర్డీఓ



**చిప్పగిరి,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** భూముల రీసర్వే కార్యక్రమం వేగవంతంగా జరుగుతున్నట్లు పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని గుమ్మనూరు గ్రామంలో భూముల రీసర్వే కార్యక్రమాన్ని తహాశీల్దార్ లక్ష్మీనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆర్డీఓ మాట్లాడుతూ భూముల రీసర్వే పకడ్బందీగా నిర్వహించి రైతులకు ఉన్న సమస్యలు పునరావృతం కాకుండ రీసర్వే కొనసాగుతుందన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ భూమి ఎంత ఉంది..మిగులు భూమి ఎంత ఉంది..అనే విషయం సర్వేలో తేలుతుందన్నారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం గ్రామాల్లో విఆర్ఓలు,సర్వేయర్లు రైతులతో కలిసి సర్వే నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ గూండాలనాయక్,సర్వేయర్ నారాయణ,విఆర్ఓ రంగన్నతో పాటు అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన తనిఖీ చేసిన మండల విద్యాధికారి సుభాన్



**పగిడ్యాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం మండల విద్యాధికారి సుభాన్, ఎపిఎం శ్రీనివాసులు సందర్శించారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నాభోజనం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం చేయలేదనీ, వెజిటబుల్ రైస్ అంటే వెజిటబుల్స్‌లేకుండా పలావ్ చేయడమేనా అని మధ్యాహ్నభోజన నిర్వాహకులను ప్రశ్నించారు. ఇలా మెనూ ప్రకారంపౌష్టికాహారం అందించాలనీ లేనిచో మధ్యాహ్నం భోజన నిర్వాహకులను తొలగిస్తామనీ హెచ్చరించారు. ఉపాధ్యాయులు కూడాను ప్రతి విద్యార్థి వేరువేరుగా భోజనం చేసేటట్లు అందరూ నీడలో ఉండేటట్లు చూడవలసిన బాధ్యత ఎంతైనావుందనీ మండల విద్యాధికారి సుభాన్, ఎపిఎం శ్రీనివాసులు సూచించారు.

## సి.యం. రిలీఫ్ పండ్ మంజూరు



**నందికొట్కూరు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామానికి చెందిన మహ్మదాలికి మంజూరు అయిన సి.ం.రిలీప్ ఫండ్ రూ.40 వేల చెక్కును యం.పి.పి.మురలీకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు ఎంతో మంది బీదవారు వైద్యం చేయించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారని అలాంటి వారికి సి.యం.రిలీప్ పండ్ నుండి అందే ఆర్థిక సహాయం ఓ వరం లాంటిదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి.సువర్ణమ్మ, సొసైటి చైర్మన్ తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కేంద్రమైన ఎంఎస్ నగర్‌లో రాధాకృష్ణ (18) ఇంటర్ చదువుతున్న విద్యార్థి తన ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆత్మహత్యకు కళాశాల యాజమాన్యమా, లేదా చదువు ఒత్తిడా అనేది పోలీస్ విచారణలో తెలియాల్సి ఉంది. నంద్యాల త్రీటౌన్ సిఐ నరసింహులు ఇచ్చిన వివరాల మేరకు రాధాకృష్ణ నందా ్యలలోని నారాయణ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత ్సరం చదువుతున్నారు. మొదటి సంవత ్సరంలో మార్కులు తక్కువ వచ్చాయి. రెండవ సంవత ్సరం కూడ పరీక్షలు దగ్గరపడుతుండగా భయాందోళనతో ఆత్మహత్య పాల్పడినట్లు సిఐ తెలిపారు. తన కుమారుడు రాధాకృష్ణ చదువులో పూర్. పరీక్షల్లో ఫెయిల్ అవుతానని అందోళనతో ఈదారుణానికి పాల్పడ్డాడు. ఈమేరకు నంద్యాల త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో మృతుని తండ్రి వెంకటరమణ ఫిర్యాదు చేశారు. ఆయన ఫిరా ్యదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సంగమేశ్వర స్వామి హుండీ లెక్కింపు



**కర్నూలు రూరల్,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని దిన్నదేవరపాడు గ్రామ పంచాయతీ పరిధిలో జగన్నాథ గట్టుపై వెలసిన రూపాల సంగమేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు సోమవారం జరిగింది. ఆలయ ఈఓ గుర్రెడ్డి,ఆలయ పర్యవేక్షణ అధికారి శ్రీనివాసరెడ్డిల ఆద్వర్యంలో హుండీ లెక్కింపు కొనసాగింది. గత ఏడాది మార్చిలో హుండీ లెక్కించగా రూ.2,41,075లు కాగా ఈ ఏడాది హుండీ ఆదాయం రూ.3,12,233లు వచ్చినట్లు ఆలయ ఈఓ తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఆదాయం పెరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి,దిన్నెదేవరపాడు సర్పంచ్ మాధవస్వామి,కమిటీ సభ్యులు సర్వేశ్వరరెడ్డి,మారుతి,రంగారెడ్డి,ప్రసాద్, ఆదిశేషులు, లక్ష్మన్న,మహేష్,రాము, శేఖర్,మద్దిలేటి,తాలుక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### పంప్‌హౌస్ ఎలక్ట్రికల్ స్టార్టర్స్

## ధ్వంసం చేసిన దుండగులు

### -రూ.4,5 లక్షలు ఆస్థినష్టం -కేసు నమోదు చేసిన పోలీసులు



**మాధవరం(మంత్రాలయం),ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:**మండల పరిధిలోని మాధవరం గ్రామ సమీపంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నది పక్కన ఉన్న పంప్‌హౌస్‌లోని ఎలక్ట్రికల్ స్టార్టర్ ్సను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు సోమవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు తుంగభద్ర నది ఒడ్డున మాధవరం ఎత్తిపోతల పథకంలో భాగంగా పంప్‌హైస్ నిర్మించి ఈ పంప్‌హౌస్ ద్వారా వివిధ గ్రామాల రైతుల భూములకు సాగునీరు అందిస్తున్నారు.ఈ పంప్‌హౌస్ నుండి సుమారు 4211 ఎకరముల భూములకు సాగునీరు అందిస్తున్నారు.అయితే గుర్తుతెలియని వ్యక్తులు పంప్‌హౌస్‌లోకి ప్రవేశించి అత్యంత విలువైన ఎలక్ట్రికల్ స్టార్టర్ ్సను ధ్వంసం చేశారన్నారు.ఈ స్టార్టర్ ్స విలువ సుమారు రూ.4.5 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు.ఇరిగేషన్ ఏఈ హరిప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ స్టార్టర్ ్సను ధ్వంసం చేసిన దుండగులను త్వరలోనే పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని చెప్పారు.అయితే ఈ పంప్‌హౌస్ గురించి బాగా తెలిసిన వ్యక్తులే స్టార్టర్ ్సను ధ్వంసం చేసి ఉంటారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.నీటిపారుదల శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆయా గ్రామాల రైతులు పేర్కొన్నారు.

## ఐక్యంగా ఎమ్మెల్సీ అభ్యర్థిలను గెలిపించుకుందాం - ఎమ్మెల్యే



**కొత్తపల్లి,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** పార్టీ ఆదేశాల మేరకు అందరు ఐక్యంగా పని చేసి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకందామని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంమైన కొత్తపల్లిలో మండల నాయకులు, కో-ఆర్డీనేటర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహా సారధులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మన ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించడమే కాకుండా అర్హులైన వారికి అందకపోతే అందేలా చూడాలని అలాగే పట్టభధ్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని, ఉపాధ్యాయ అభ్యర్థిగా రామచంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, కొక్కెరంచ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, శివపురం సర్పంచ్ చంద్ర శేఖర్‌యాదవ్, పెద్దగుమ్మడాపురం సర్పంచ్ నక్క విజయ్‌కుమార్, గోకవరం సర్పంచ్‌కలుబండి మారెన్న, కో-ఆర్డీనేటర్లు, సచివాలయకన్వీనర్లు, గృహాసారథులు, పి.ఓ.సి.సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో డిఐజి అమ్మిరెడ్డి



**మంత్రాలయం,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై డిఐజి అమ్మిరెడ్డి సోమవారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగత ం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీమఠంప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు పట్టువస్త్రాలు,పరిమళ ప్రసాదం,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు,ఎస్ఐలు వేణుగోపాల్‌రాజు,వెంకటేషం తదితరులు ఉన్నారు.

## వివాహిత అదృశ్యం



**బనగానపల్లె,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:** మండలంలోని మీరాపురం గ్రామానికి చెందిన వివాహిత సుమిత్ర కనిపించడంలేదని తల్లి బిజనవేముల వెంకటలక్ష్మమ్మ బనగానపల్లె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు సుమిత్ర తన భర్తతో మనస్పర్థలు ఉండడంతో ఆమె అవ్వ గారి ఊరు నంద్యాల మండల పెద్దకొట్టాల గ్రామంలో ఉండేదని అయితే తన పుట్టిలైన మీరాపురం గ్రామంలో ఈనెల 7వ తేదిన దేవర ఉండడంతో గ్రామానికి వచ్చిందన్నారు.అయితే తిరిగి 11వ తేదిన పెద్దకొట్టాలకు వెలుతున్నాని బయలుదేరిందని కాని గ్రామానికి చేరుకోలేదని దీంతో కుటుంబ సభ్యులు బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదని దీంతో తల్లి వెంకటలక్ష్మమ్మ ఫిర్యాదులో పేర్కొందని పోలీసులు తెలిపారు.సుమిత్రకు ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు.ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.